అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com


తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 203 | 02-09-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## తెలుగువాడిగా జస్టిస్

# సుదర్శన్‌రెడ్డిని బలపర్చాలి



వివరాలు 2లో..

- ఆత్మప్రబోధానుసారం ఓటేయండి
- చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది.



## ప్రమాదంలో భారత

# ఎన్నికల ప్రక్రియ

- ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ
- నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు
- గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి



## హైకోర్టులో మరోమారు కేసీఆర్‌కు చుక్కెదురు

సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

వార్త 2లో

## సిబిఐ విచారణకు

# భయపడేది లేదు

వివరాలు 2లో..

- రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు
- గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర
- మీడియాతో రేవంత్‌పై మండిపాటు

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు.





## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

వివరాలు 2లో..

కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్



## వారు కోరినట్లే సిబిఐ విచారణ

నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే
పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్


వార్త 2లో

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ

### శాసనమండలిలో బిఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు. చైర్మన్ పోడియాన్ని ముట్టడించిన ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు. మండలి కార్యకలాపాలను అడ్డుకున్నారు. జై తెలంగాణ నినాదాలతో మండలిని హోరెత్తించారు. కాళేశ్వరం నివేదిక ప్రతులను చించి చైర్మన్‌పైకి విసిరి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌కు సీబీఐ వద్దు, రేవంత్‌కు సీబీఐ ముద్దు, రాష్ట్రాన్ని బాగు చేస్తే సీబీఐ కేసులా.. సిగ్గుసిగ్గు, బడేభాయ్.. చోటేభాయ్ ఏక్ హై.. కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై, వియ్ వాంట్ జస్టిస్ అంటూ అంటూ నినాదాలు చేసారు.



## నోటీసులపై మరో వారం గడువు కోరాం: కడియం

వార్త 2లో



## బిసి బిల్లుకు

# ఆమోదం తెలపండి

- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బిసి బిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ

2లో

## బిసి బిల్లుకు మండలి ఆమోదం

### బిఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్య ముగిసిన మండలి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ శాసనమండలలో సోమవార బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తరవాత నిరవధికంగా వాయిదా పడింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు-వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. అసెంబ్లీలోకాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చైర్మన్ పోడియం దగ్గర బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు.

# హైకోర్టులో మరోమారు కేసీఆర్‌కు చుక్కెదురు

## సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరో సారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎం-కై-÷-వరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరపు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

## నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే

## పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సిబిఐ విచారణకు భయపడేది లేదు

## రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు

## ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు

## గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర

## మీడియాతో రేవంత్‌పై మండిపాటు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట.గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ- సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు-న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు.

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బలపర్చాలి

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

## చంద్రబాబు, జగన్, పవన్‌లకు

## సిఎం రేవంత్ పిలుపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది.



రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు.



కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల,పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారని చెప్పారు. చంద్రబాబు, కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాలన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

# ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

## ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ

## నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు

## గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి

భారతదేశంలో ఎన్నికల పక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ- నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు- వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు-హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..?. రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

## సిబిఐ విచారణకు బిజెపి ముందు నుంచే డిమాండ్

## ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం

## కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

## 22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్

హైదరాబాద్,

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపినేత కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్ఆర్ టోల్ - టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీ-ఆర్ భుజాలు తడుముకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు.

# నోటీసులపై మరో వారం గడువు కోరాం: కడియం

హైదరాబాద్,

మాకు మరో వారం రోజుల గడువు ఇవ్వండి అని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. కడియం శ్రీహరి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ నుంచి తమకు నోటీ-సు వచ్చింది వాస్తవమేనని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ గడువు సరిపోదని, ఈ గడువు తర్వాత కూడా తమకు అదనంగా మరో వారం రోజుల సమయం ఇవ్వాలని కోరగా అందుకు స్పీకర్ సమ్మతించారని ఆయన చెప్పారు. ఈ గడువులో తాము సమాధానం ఇస్తామని కడియం తెలిపారు. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని పదవ షెడ్యూలు ప్రకారం ఫిరాయించిన ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఒకవైపు స్పీకర్‌కు నోటీ-సు ఇవ్వడం, మరోవైపు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీ-వల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సమాధానం తెలియజేయాలంటూ నోటీసు పంపించారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

## గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు

## బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ

హైదరాబాద్,

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు.

# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

## విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత

## మరో 1500 మంది వరకు క్షతగాత్రులు

**కాబూల్,**

అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు– ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు– తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు– అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు– సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్ఘానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు–ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు– ఎదుర్కొంటు–న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్





ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు–ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు– చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు– పేర్కొన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన

**కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ**

**సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా**

**కెటిఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

హైదరాబాద్,

:రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు– వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు– పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు– వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు– చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం – రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**


**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

**అమరావతి,**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా**

చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు







చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ–, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో

హైటెక్ సిటీ– నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ– రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు– ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు– అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..


# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**

**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,**

అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు– వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్టాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్రు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది.

అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్‌ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

**హైదరాబాద్,**

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులంటే ఎలా

### కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం

### వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం

### అందుకే బిఏసి నుంచి వాకౌట్ చేశాం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,**

రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్‌ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్‌ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటి పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

### రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

### సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

**హైదరాబాద్,**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమిర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గోదావరికి పోటెత్తిన వరద

### నీట మునిగిన బాసర వీధులు

**ఆదిలాబాద్,**

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

### విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత

**చెన్నై,**

విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటు-తో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు- ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు- మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు రోజుకు 12-18 గంటలు పనిచేయాల్సి వస్తుందని.. కొన్నిసార్లు ఒకే షిఫ్ట్‌లో 24 గంటలు కూడా విధుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటు-ందన్నారు. మరికొందరిలో అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఉండొచ్చని తెలిపారు.

# కల్కాజీ ఆలయ సేవకుడు దారుణ హత్య

న్యూఢిల్లీ,

ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలోని సేవకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమిటి అని ఆయన ఎక్స్ లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పుడు దేవాలయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా? లేదా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సేవకుడి పేరు యోగేంద్ర సింగ్. ఢిల్లీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది అని ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ అన్నారు. రాష్ట్రంలోని పోలీసులు రాజకీయ పనులతో బిజీగా ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారీకేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట



ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా



హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.



# పిచ్‌కు నిప్పుపెట్టిన గ్రౌండ్ స్టాఫ్

క్రికెట్ మ్యాచ్?కు వర్షం ఆడ్డంకి కలిగించడం సహజమే. దీంతో మైదానంలోని పిచ్ తడవకుండా కవర్లు కప్పుతారు. అలా పిచ్?ను కాపాడుతారు. వర్షం తర్వాత పిచ్?పై రోలన్?ను అటూ, ఇటూ తిప్పుతూ పిచ్?ను ఎండబెడతారు. కానీ వర్షం తర్వాత మైదానం ఎండబెట్టడానికి ఓ మ్యాచ్?లో తీసుకున్న ఒక వింత నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నమీబియా- స్కాట్లాండ్ మధ్య జరిగిన %×జజ% వరల్డ్‌కప్ లీగ్ 2 మ్యాచ్‌లో గ్రౌండ్ స్టాఫ్ పిచ్‌పై మంటలు పెట్టారు. ఈ ఘటన ఫొటోలు బయటకొచ్చాయి. ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో క్రికెట్?లో లో హాట్ టాపిక్ గా మారింది.కెనడాలోని ఆంటారియో మ్యాపిల్ లీఫ్ నార్త్ వెస్ట్ గ్రౌండ్‌లో ఆగస్ట్ 29న వర్షం పడింది. ఉదయం నుంచే ఆట మొదలు కాలేదు. మధ్యలో పలు సార్లు పిచ్ ఇన్‌స్పెక్షన్‌లు చేసినా పరిస్థితి మెరుగుపడలేదు. సాయంత్రం మరోసారి పరిశీలనకు సిద్ధమవుతున్నప్పుడే గ్రౌండ్ స్టాఫ్ ఒక విచిత్రమైన పద్ధతి ఎంచుకున్నారు. పిచ్‌పై నిప్పు పెట్టి దాన్ని ఎండబెట్టాలని చూశారు. ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఆశ్చర్యపోయారు. ఇది ఆధునిక క్రికెట్‌లో చాలా అరుదుగా జరిగే విషయం. అయినప్పటికీ పిచ్ పూర్తిగా ఆడే స్థితికి రాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది.నమీబియా- స్కాట్లాండ్ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకు 21 మ్యాచ్‌ల్లో 11 విజయాలతో స్కాట్లాండ్ 3వ స్థానంలో ఉంది. మరోవైపు 22 మ్యాచ్‌లు ఆడిన నమీబియా కేవలం 8 గెలిచి 6వ స్థానంలో నిలిచింది. అమెరికా జట్టు 20 మ్యాచ్‌ల్లో 14 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి మ్యాచ్ ఫలితం జట్ల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. కాబట్టి మ్యాచ్ రద్దు కావడం ఇరుజట్లకూ తలనొప్పిగా మారింది.ఈ మ్యాచ్‌కు ముందు నమీబియా, కెనడాపై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కానీ స్కాట్లాండ్ మాత్రం నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయింది. 369 పరుగులు చేసినా, డచ్ జట్టు నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేధించింది. ఈ ఫలితాల తర్వాత స్కాట్లాండ్ పాయింట్ల పట్టికలో నిలబడేందుకు ఇబ్బంది పడుతోంది. మరోవైపు నమీబియాకు క్వాలిఫికేషన్ రేసు మరింత కఠినమవుతోంది.ఇప్పుడు ఇరుజట్లు తమ తదుపరి మ్యాచ్‌లలో కెనడాను ఎదుర్కోబోతున్నాయి. ఆగస్ట్ 31న స్కాట్లాండ్, సెప్టెంబర్ 2న నమీబియా కెనడాతో తలపడతాయి. ముఖ్యంగా నమీబియా 2027 వరల్డ్‌కప్ సహ ఆతిథ్య దేశం అయినప్పటికీ ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ లేదు. కాబట్టి ఈ లీగ్‌లో సాధించే ప్రతి విజయమే భవిష్యత్తుకు కీలకం అవుతుంది. నమీబియా 2003 తర్వాత మళ్లీ వరల్డ్‌కప్ ఆడాలని కలలు కంటోంది. స్కాట్లాండ్ మాత్రం 2015 తర్వాత ఆ టోర్నమెంట్‌లోకి ప్రవేశించలేదు. ఈసారి లీగ్ 2లో బలమైన ప్రదర్శన ఇవ్వకపోతే మళ్లీ ఆ కలలు నెరవేరవు.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కాలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.




# ప్రో కబడ్డీ చీఫ్ గెస్ట్?గా వైభవ్

2025 ప్రో కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్?గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్?కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్?కు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అయితే మ్యాచ్? ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్?గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్?పై



బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్?తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ ప్లేయర్ పర్?దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్?దీప్ ప్రో కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్?గా టాప్?లో కొనసాగుతున్నాడు. 2025 ఐపీఎల్?లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్?లో డెబ్యూ మ్యాచ్? ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్?లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే



ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.కాగా, ఈ సీజన్?ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్- తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లో తమిళ్ తలైవాస్ జట్టు 38- 35 తేడాతో తెలుగు టైటాన్స్?ను ఓడించింది. అర్జున్ దేశ్వాల్ సూపర్ 10 నమోదు చేయగా, పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు సాధించాడు. ఈ ఇద్దరూ తమిళ్ తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని మద్యం దుకాణంను ఆవాస ప్రాంతాలకి దూరంగా మార్చాలి.




**అక్షరకలం/తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని ఉన్న మద్యం దుకాణం ను ఆవాసాలకి సుదూర ప్రాంతాలకి పంపించాలని బి ఎస్ పి పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు వెన్నబోయిన. రమేష్ యాదవ్, మండల కార్యదర్శి , కొమ్ము. పూలే , తిరుమలాయపాలెం మండలంలో ప్రజావాణి లో మండల అధికారులకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో వెన్నబోయిన. రమేష్ మాట్లాడుతూ. మండల కేంద్రంలోని మధ్యందుకాణం ఆవశాలకి మధ్యలో ఉండటం వలన ప్రజలకి ఇబ్బందికరంగా ఉన్నదని , ఆ ప్రక్కనే పిల్లలు చదువుకునే హాస్టల్ ఉన్నందున పిల్లలు బడికి పోయే దారి మద్యం షాపుకి ప్రక్కన్నే ఉన్నందున ఆ దారి పిల్లలు బడికి అటునుండి వెళ్ళితే దగ్గరగా ఉంటుంది కానీ అట్టి దారిని మూసేసి హాస్టల్ వెనక వైపు నుండి దారి పెట్టి పిల్లలను అటువైపుగా బడికి పంపిస్తున్న క్రమంలో అటు వైపు కోతుల బెడద ఉండి పిల్లలని బడికి పోకుండా అడ్డుకుంటున్నాయి పిల్లలు బిక్కు, బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టు కొని వెళ్లే పరిస్థితి ఉన్నందున మండల అధికారులు ఇట్టి విషయం పై తక్షణమే చర్య తీసుకొని మద్యం దుకాణంని ఊరు బయటకి తరలించి పిల్లలకి జన ఆవాసాల ప్రక్కనుండి దారి తెరిచి పంపించాలని ఆప్రక్కనే హాస్పిటల్ కూడా ఉండటం వలన పేటెంట్ లకికూడా ఇబ్బందికి గురివుతున్నారు. అధికారులు గమనించగలరని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మట్టే. నాగేశ్వర్రావు , పూలే, వెన్నబోయిన. రమేష్ పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బస్టాండ్ సదుపాయం లేక ప్రయాణికుల అవస్థలు.



**అక్షరకలం/తిరుమలాయపాలెం:**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్లే రహదారి పై నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు ఖమ్మం నుంచి వచ్చే బస్సులు తిరుమలాయపాలెంమండల కేంద్రం లో ఆగుతుంటాయి మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ఆగాల్సిన బస్సులను బురదలోనే నిలుపుతున్నారు దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులు పాలవుతున్నామని ప్రజలు వారి ఆవేదన విన్నవిస్తూన్నారు. ఇట్టి విషయమై అధికారులు వెంటనే స్పందించి ప్రయాణం ప్రాంగణం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

# దంచి కొట్టిన వాన

## ఇండ్లల్లోకి చేరిన వరద నీరు

**మంగపేట, సెప్టెంబర్ 01 ( అక్షర కలం ) :**



ఆదివార రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు మండలంలోని పలు గ్రామాలలో వాన దంచి కొట్టింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మంగపేట మండలంలోని రమణక్కపేట , రాజుపేట తదితర గ్రామాల్లో వరద నీరు పలు ఇండ్ల చుట్టూ చేరింది. రమణక్కపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పలువురి ఇండ్లల్లోకి వరద నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంటి లోపలకి వచ్చిన వరద నీరును బయటకు ఎత్తి పోసుకున్నారు. రమణక్కపేటలో రహదారిపై వరద నీరు చేరడంతో రహదారి చెరువుని తలపించింది. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పాలాయిగూడెం గ్రామంలో రైతు సేవా సహకార



సంఘం చైర్మన్ తోట రమేష్ ఇంటి కాంపౌండ్ వాల్ ( ప్రహరీ గోడ ) పడిపోయింది. లోతట్టు ప్రాంతాలలోని పంట పొలాలు నీట మునిగాయి. మండలంలోని పలు గ్రామాలలో మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్.సూరి, మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి, ఎంపీడీవో బద్రు నాయక్, ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పరిశీలించారు.



# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

## బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**మంగపేట, సెప్టెంబర్ 01 ( అక్షర కలం ) :**




త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చెయ్యాలని బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన మంగపేటలో సోమవారం స్థానిక విలేకరులతో కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హమీలను పూర్తిగా ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వాడ వాడానా, పల్లె పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ మహిళకు నెలకు 2500 వందలు రూపాయలు, సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం, తులం బంగారం, మహిళలకు స్కూటీలు తదితర హామీల విషయంలో కాంగ్రెస్ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలపాలని అన్నారు. యూరియా కొరత, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీ హామీ పథకాలు ప్రజలకు వివరిస్తూ అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఅర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు, అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలు మన కొరకని ,ఈ అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తూ మండలంలో 25 గ్రామ పంచాయతీలలో బిఅర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలని కార్యకర్తలను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్

**మంగపేట, సెప్టెంబర్ 01 ( అక్షర కలం ) :**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలనే ఒకే ఒక్క లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ లేని యూరియా కొరతను ఉందని తప్పుడు ప్రచారాలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న మద్దతును చూసి ఓర్చుకోలేక స్థానిక ఎన్నికల్లో అప్రతిష్ట పాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ బూటకపు ఆరోపణలు చేయిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర రాజధానిలో బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో వెలగబెట్టిన లక్ష కోట్ల కుంభకోణాన్ని, దేశంలో మోడీ సర్కార్ చేసిన ఓటు చోరీ ని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీపై జీర్ణించుకోక టిఆర్ఎస్ అసత్యపు ఆరోపణలతో ఎదురు దాడి చేయాలని చూస్తుందనని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ యూరియా కొరత అంటూ పక్కదారి పట్టిస్తున్న విషయం ప్రజలకు తెలుసునని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటుతో రైతులు, రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గట్టి గుణపాఠం చెబుతారని నరేందర్ హెచ్చరించారు.

# వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



**మంగపేట, సెప్టెంబర్ 01 ( అక్షర కలం ) :**

గణపతి నవ రాత్రులను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన మంగపేటలో సమ్మక్క సారక్క యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద , కమలాపురంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్త జనం పోటెత్తారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

# జంగ్ సైరన్,సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం....జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి

**ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన**

పి.ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగిల్ల మురళి డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షన్,కార్మికులు ఐక్యంగా నల్ల దుస్తులు ధరించి కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సి.పి.ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఉద్యోగులు ఉద్యోగ జీవిత జీవితాంతరం భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వాటాను గత ప్రభుత్వం నుండి జమ చేయకపోవడం దారుణం అన్నారు.ఉద్యోగులు సిపిఎస్ ద్వారా నష్టపోతున్నారని, ఉద్యోగులు పెండింగ్ బిల్లులను అందజేయాలని అన్నారు. హెల్త్ కార్డులను అమలు చేసి జీవో ఎమ్మెస్ నెంబర్317 బాధితులను న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సిపిఎస్ కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన మీటింగ్ కు జిల్లా నుండి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి,జేఏసీ కో చైర్మెన్ వెంకటేశ్వర్లు,రాజశేఖర్,తరాల పరమేష్ ,అలీమ్,వెంకులు, బిక్షమయ్య,జనార్దన్,సందీప్ రెడ్డి,చరిత రెడ్డి అలీం కృష్ణమూర్తి శ్రీశైలం,వెంకట్రా ంరెడ్డి,చేకూరి నరసింహ చారి,రాంబాబు, ఆకునూరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,కత్తుల మనోజ్ ప్రదీప్, ప్రవీణ్,సైదులు,సత్యనారాయణ, రవీందర్ రెడ్డి,లింగయ్య, నారాయణ స్వామి కాశీం మధు మల్లికార్జున్ స్వామి నేతా,నరేష్, రాజశేఖర్ రుణ దేవి,ధారావత్ సైదులు,రమ్య సుధా,ఏడుకొండలు,అజీమ్,శ్రీనివాస్, తదితర జేఏసి నాయకులు పాల్గొన్నారు.




# గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ::



**నల్లగొండ: సెప్టెంబర్ 1 (అక్షర కలం) ప్రతినిధి :**

గిరిజనులలో వెనుకబడి వున్నవారికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించేందుకుగాను "ఆదికర్మ యోగి అభియాన్" జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ ( డి.యం.టి) కృషి చేయడముజరుగుచున్నదని జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు అన్నారు. 01-09-2025, సోమవారము ప్రజావాణి కార్యక్రమము నల్లగొండ లో ఓరయంటేషన్ నిర్వహించడము జరిగినిది అందులో బాగముగా డి.యం.టి విధులు, కర్తవ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, హైద్రాబాద్లో నిర్వహించిన (04) రోజులు శిక్షణా కార్యక్రమములో ఏమి నేర్చుకున్నారో మీరు నేర్చుకున్న విషయాలు క్రింది స్థాయిలో ఏ విధముగా ఉపయోగపడతాయి అని ఆరా తీసినారు, ఈ సందర్భముగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, నల్లగొండ గారు మాట్లాడుతూ జిల్లా స్థాయి డి.యం.టి గారు బ్లాక్ స్తాయి బి.యం.టి (బ్లాక్ మాస్టర్ ట్రైనర్)కు (03) రోజుల శిక్షణ ఇవ్వడము జరుగుచున్నది అందుకు గాను తేది: 08.09.2025 నుండి 10.09.2025 కేటాయించడము జరిగినది అని వివరించడము జరిగినది, అదేవిధముగా జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు సంబందిత శాఖల అధికారులకు కూడా వారి శాఖ నుండి ఎంచుకోబడిన బి.యం.టి లను (బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్) రిలీవ్ చేయవలసినదిగా ఆదేశించడమైనది.జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, నల్లగొండ గారు మాట్లాడుతూ " ఆధి కర్మయోగి అభియాన్" ఉద్దేశ్యము ఏమనగా గిరిజనులకు విద్యా, వైద్యము, త్రాగేనీరు, సమతుల ఆహారము మరియు ఉపాధి అవకాశాలను అందించడము లక్ష్యముగా అది కర్మయోగి మిషన్ పనిచేస్తుందని వివరించారు, వివిధ శాఖల ఉద్యోగుల సమన్వయముతో గిరిజన గ్రామాలలో వారి వారి స్థితి గతులను అధ్యయనము చేసి వారిని ప్రోత్యహించి అభివృద్ధి వైపు అడుగులు వేసే విధముగా చైతన్యవంతులను చేయవలసిన భాద్యతలు డి.యం.టి (జిల్లా మాస్టర్ ట్రైనర్స్) మరియు బి.యం.టి (బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్) లదే అన్నారు. గిరిజనుల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణముగా తగు చర్యలను తీసుకోవాలని తెలిపారు. నల్లగొండ జిల్లాలో (14) మండలాలు, (52) గ్రామాలు మరియు (138) ఆవాసాలు (హాబిటేషన్స్) లయందు వారి జీవనోపాధి పెంపొందించేందుకు కృషి చేస్తాయి అని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, నల్లగొండ గారు జిల్లా కలెక్టర్, నల్లగొండ గారికి వివరించడము జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (ఎల్.బి), జాయింట్ కలెక్టర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీ యం. ఛత్రు గారు మరియు ఇతర సంబందిత జిల్లా స్థాయి అధికారులు పాల్గొనడము జరిగినది అంతేకాకుండా వివిధ శాఖలకు సంబందించిన డి.యం.టి ( జిల్లా మాస్టర్ ట్రైనర్) లు కూడా పాల్గొనడము జరిగినది.

# భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం

## 34 వార్డులో వినాయకుడి వద్ద మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్యాపేట / అక్షర కలం : ప్రతినిధి**



భక్తి మార్గం తోనే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొంటుందని సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య, అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 34 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ , ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాదం ను సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య , ఎస్సై ఏడుకొండలు, ప్రవీణ్,ప్రారంభించి మాట్లాడారు. వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఆది దేవుడిగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రం, టిఆర్ఎస్ నాయకులు తాహెర్ ,సిఐ వెంకటయ్య, ఎస్సై లు ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్,కమిటీ సభ్యులు అమర్ , శ్రీకాంత్, అంజాద్, వంశీ, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు

**సూర్యాపేట,సెప్టెంబర్ 1 (అక్షర కలం) ప్రతినిధి :**




సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు , వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మానవ నష్టం,పశు నష్టం,కూలిన ఇండ్లు,ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి, రహదారులు, లో లెవల్ కల్వర్ట్ లు, బ్రిడ్జిలు దెబ్బతినడం జరిగిందని, అలాగే పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రోడ్లు, గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ లాంటి వాటిపై నష్టం అంచనా వివరాలను, వరదల వల్ల పొలాలలో ఇసుక మెటలు, పంట నష్టం, మిషన్ భగీరథ పైప్ లైనింగ్ కి జరిగిన నష్టాలు , మున్సిపాల్టిలలో జరిగిన నష్టాలపై నివేదికలు సమర్పించాలని, పునరావాస కేంద్రాలకి సంబందించిన వివరాలు, ఇరిగేషన్ అధికారులు కాల్వలు, చెరువులు, మైనర్ మేజర్ ప్రాజెక్ట్ ల కి చెందిన నష్టం వివరాలని క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ.. అఫీషియల్‌గా ప్రకటించిన మేకర్స్

ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది.




# కొలిక్కొచ్చిన కథ? ఈ సారి అంతకు మించి..

'పుష్ప 2'తో ఊహకందని విజయాన్ని అందుకున్నారు డైరెక్టర్ సుకుమార్. ఆయన నెక్ట్స్ సినిమా రామ్‌చరణ్‌తో ఉంటుందని అందరికీ తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి వీరి కాంబినేషన్ అంటే అంచనాలు మామూలుగా ఉండవ్. పైగా 'పుష్ప 2' తర్వాత సుకుమార్ నుంచి వచ్చే సినిమా కూడా ఇదే. ఈ ప్రాజెక్ట్ అయితే సెట్ అయ్యింది కానీ, కథైతే ఖరారు కాలేదు.అందుకే తగిన కథ కోసం తన టీమ్‌తో కలిసి బ్యాంకాక్ వెళ్లిన సుకుమార్.. రీసెంట్‌గా తిరిగొచ్చారు. ఎట్టకేలకు కథపై ఓ స్పష్టత వచ్చినట్టు తెలుస్తున్నది. త్వరలోనే రామ్‌చరణ్‌కి కథ వినిపిస్తారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ కథ విషయానికొస్తే.. 'రంగస్థలం' కంటే భిన్నమైన కథనే సుకుమార్ రెడీ చేశారట. నిజానికి రామ్‌చరణ్‌తో ఓ చక్కటి ప్రేమకథ చేయాలనేది సుకుమార్ కోరిక. కానీ మారిన రామ్‌చరణ్ ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకొని ఈసారి కూడా యాక్షన్ డ్రామానే తయారు చేశారట.



# ఈ స్థల ప్రభావం నాపై ఎంతో ఉంది

సినిమాల్లో హాట్ హాట్‌గా, టామ్ బోయ్‌లా కనిపించే నభా నటేష్‌కి వ్యక్తిగతంలో ఆధ్యాత్మిక భావాలెక్కువ. ఇటీవల తన స్వస్థలమైన శృంగేరికి వెళ్లి, అక్కడి ప్రసిద్ధ దేవాలయాలను సందర్శించి, ఆ విశేషాలను, ఆ ఫొటోలను తన ఇన్‌స్టాలో షేర్ చేసింది నభా. ఆ ఫొటోల్లో సంప్రదాయబద్ధంగా చుడీదార్ ధరించి చూడముచ్చటగా కనిపిస్తున్నది నభా నటేష్. 'శృంగేరి నా జన్మస్థలం. మహర్షులు తపస్సు చేసిన పవిత్రభూమి ఇది. దశరథుడితో పుత్రకామేష్టి చేయించిన ఋష్యశృంగుడికి ఈ నగరంతో అనుబంధం ఉంది. అందుకే జగద్గురు ఆదిశంకరాచార్యులవారు ఇక్కడే తొలి పీఠాన్ని స్థాపించారు. జ్ఞాన స్వరూపమైన శారదాంబ కొలువైన స్థలం ఇది. వేదాలను, కళలను నాకు పరిచయం చేసింది శృంగేరి నగరమే. చిన్నతనం నుంచి ఇక్కడే పెరగడం వల్ల ఈ స్థల ప్రభావం నాపై ఎంతో ఉంది. దట్టమైన అడవుల మధ్య, భారీ వర్షపాతానికి ప్రసిద్ధి చెందిన శృంగేరి నాకు మరపురాని జ్ఞాపకం. ఇక్కడికొచ్చిన ప్రతిసారీ చిన్ననాటి జ్ఞాపకాలు నన్ను పలకరిస్తూవుంటాయి' అంటూ చెప్పుకొచ్చింది నభా నటేష్.



# కొత్తవాళ్లతో కొక్కొరొకో

దర్శక, నిర్మాత రమేశ్‌వర్మ ఆర్‌వి ఫిల్మ్ హౌస్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి తొలి ప్రయత్నంగా నిర్మిస్తున్న చిత్రం 'కొక్కొరొకో'. కొత్త తారలు నటించనున్న ఈ చిత్రం ద్వారా శ్రీనివాస్ వసంతల దర్శకునిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రేఖవర్మ క్లాప్ ఇవ్వగా, మరో నిర్మాత కూరపాటి శిరీష కెమెరా స్విచాన్ చేశారు. దర్శక,నిర్మాత రమేశ్‌వర్మ స్క్రిప్ట్‌ను దర్శకుడు శ్రీనివాస్ వసంతలకు అందజేశారు. కథ, స్క్రీన్‌ప్లే రమేశ్‌వర్మ అందించిన ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సోదరుడు, ప్రముఖ నేపథ్య గాయకుడు జి.వి.సాగర్ మాటలు రాస్తుండటం విశేషం. రెగ్యులర్ షూటింగ్ తర్వలో ప్రారంభం కానున్నదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ఆకాష్ ఆర్.జోషి, సంగీతం: సంకీర్తన్, సహ నిర్మాత: నీల్లాద్రి ప్రొడక్షన్స్, నిర్మాతలు: రేఖవర్మ, కూరపాటి శిరీష.





# డ్రాగన్‌లో మాఫియా డాన్?

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'డ్రాగన్' (టైటిల్ ఇంకా ఖరారు కాలేదు) సినిమా నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఎన్టీఆర్‌ను మునుపెన్నడూ చూడని రీతిలో అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ దర్శకుడు ప్రశాంత్‌నీల్ స్క్రిప్ట్ రాశారని, ఆయన పాత్ర హై ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో సాగుతుందని చెబుతున్నారు. ఈ సినిమా గురించి తాజా అప్‌డేట్ ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమా సెకండాఫ్‌లో వచ్చే ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కథకు ఆయువుపట్టులా ఉంటుందట. ఈ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్ పాత్ర మాఫియా నేపథ్యంలో నడుస్తుందని, ఈ సన్నివేశాలపై దర్శకుడు ప్రశాంత్‌నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోబోతున్నారని అంటున్నారు. ఇప్పటికే ఈ చిత్రం ముప్పై శాతానికి పైగా చిత్రీకరణ పూర్తిచేసుకుంది. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవిబస్రూర్ సంగీతాన్నందిస్తున్నారు. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్నది.

# వైభవంగా గామా అవార్డుల పండుగ

ప్రతిష్టాత్మక అవార్డ్స్, అయిదో ఎడిషన్ వేడుకలు శనివారం దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో గ్రాండ్‌గా జరిగాయి. వైభవ్ జ్యూవెలర్స్ సమర్పణలో జరిగిన ఈ ఈవెంట్‌లో టాలీవుడ్ నుంచి పలువురు సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. గామా బెస్ట్ మూవీగా 'పుష్ప 2', బెస్ట్ యాక్టర్‌గా అల్లు అర్జున్, బెస్ట్ డైరెక్టర్‌గా సుకుమార్ అవార్డులను గెలుచుకున్నారు.



# బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రధమ ఉత్తీర్ణత పొందిన వారికి బ్యాడ్జి అందజేత






**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

రెండువేల ఇరవైనాలుగు మరియు రెండువేల ఇరవై ఐదు సంవత్సరానికి చెందిన విద్యార్థినులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రధమ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బ్యాడ్జి పెట్టి అభినందనలు తెలియజేయుటకు పాఠశాలకు ముఖ్యఅతిథిగా గాదె మాధవరెడ్డి గారిని ఆహ్వానించిన ప్రథమ ఉపాధ్యాయిని తోటమల్ల.రమ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి మా బాలిక ఉన్నత పాఠశాలకు విచ్చేసిన మాధవ రెడ్డికి పూల బొకేతో స్వాగతం పలుకుతూ వారు మా పాఠశాలకు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నారు జెసిబి ప్రోక్లైన్ తో స్కూలు ఆవరణలో పరిశుభ్రం చేయడం అలాగే ఒక బీరువాని ఆఫీస్ నిమిత్తంగా ఇవ్వడం ఇలా ఏ కార్యక్రమానికి ఆహ్వానించిన వారి వంతుగా సహాయ సహకారాలు అందించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ఈ రోజున పృథ్వి అనే స్టూడెంట్ నేషనల్ స్పోర్ట్స్ లో వెళ్లడం కొరకు మాధవ రెడ్డి గారు వంతుగా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు గాదె.మాధవ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి సాకారం చేసుకోండి అనే నినాదంతో మీరు ఎంతో కష్టపడి చదివి ఉన్నతమైన స్థితికి వెళ్లాలని చదువుతోపాటుగా ఆటపాటల్లో పాల్గొనాలని ఇక్కడ విద్యని బోధించే అటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతో సంస్కారమంతైన విద్యని నేర్పిస్తుండటం విద్యార్థుల అదృష్టమని వారు ఆకాంక్షించారు అలాగే విద్యార్థులు కూడా ఎంతో క్రమశిక్షణతోనే చదువుకొని ఉన్నతమైన శిఖరాలకి ఎంతో మంది వెళ్లారని రాబోవు కాలంలో మీరందరూ కూడా ఆ స్థితికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అభినందిస్తూ ఇక్కడ పని చేసే ప్రతి ఉపాధ్యాయులకి నేను అభినందనలు తెలియజేస్తున్నానని గాదె.మాధవ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని తోటమల్ల రమ గాదె.మాధవరెడ్డి.. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని హర్షధ్వానాలతో ముగించారు.

# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.. న్యూ డెమోక్రసీ




**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

చర్ల దుమ్ముగూడెం మరియు ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ పిఓ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఐటీడీఏ పీవో రాహుల్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది అనంతరం ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ లు మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు ముప్పైసంవత్సరాలుగా గడ్డోరుగట్టు,మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముప్పైఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు కోరారు. అనంతరం పిఓ గారు మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా మరియు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా, కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు. పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు. పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా జనవేని శ్రీనివాస్ ముదిరాజ్



**అక్షర కలం /ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రాన్ని ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడు....... చేతుల మీదుగా తీసుకున్న జనవేని శ్రీనివాస్. టిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ముదిరాజులు అణచివేయబడుతున్నారు అని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కూడా ముదిరాజులను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారాన్ని చేజిక్కించుకొని ముదిరాజ్ జాతికి న్యాయం చేయడం లేదు అని బీసీ డి నుండి ముదిరాజులను బిసి ఏకు మార్చేంతవరకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పోరాడుతూనే ఉంటుంది అని పార్టీలకు అతీతంగా ముదిరాజులు ఈ పోరాటంలో పాల్గొని మన హక్కులను సాధించుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్,బోయిని దేవరాజ్, అశోక్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ ముదిరాజ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, జిల్లా వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కీసర సంపత్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చందా శ్రీనివాస్ ముదిరాజ్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడల రమేష్ ముదిరాజ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పోలు సంపత్ ముదిరాజ్ అక్కన్నపేట మండల అధ్యక్షులు కాశబోయిన రవి ముదిరాజ్. ఉత్సవాలు మండల నాయకులు కరీంనగర్ జిల్లా నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం అభినందనీయం

**కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆదినారాయణ**



మంగపేట, సెప్టెంబర్ 01 ( అక్షర కలం ) : బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ్యులందరూ సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల ముత్తినేని ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ తెలంగాణలో నివసిస్తున్న బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లతో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి, శాసన సభ్యులకు ముత్తినేని ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది -తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర -సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే -నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు? -దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి-బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలి -ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నది -ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్ళు చేస్తున్న కుట్రనే -కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదు -కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం -ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారు...-కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదు...-కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే....-బడేభాయ్.. చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారు....-తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసిఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు....-కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుంది....-తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి... తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదు... జై తెలంగాణ అని కూడా నినాదం చేయని రేవంత్ రెడ్డి-ప్రజలంతా గమనిస్తున్నారు.. రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త-తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బి ఆర్ఎస్ పార్టీ దేరుకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు,యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు,తదితరులు ఉన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**మిర్యాలగూడ సెప్టెంబర్ 01 అక్షర కలం న్యూస్**



మాదిగ ఉద్యోగుల సమాఖ్య మిర్యాలగూడ డివిజన్ ఆధ్వర్యంలో అవంతిపురం మార్కెట్ యార్డులో ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పదోన్నతి పొందిన డిజిటల్ ప్రధానోపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య సెక్రటరీ పాల్వాయి వెంకటయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ రేగురి రాము, రాష్ట్ర సభ్యులు వంగూరి వీరయ్య , బచ్చలకూర సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల జానయ్య, డివిజన్ అధ్యక్షులు మత్స సైదులు ప్రధాన కార్యదర్శి కత్తి అంజి కుమార్ కోశాధికారి ఈట నాగేందర్ పాల్గొన్నారు.

# గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...!

– ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు

– మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తుంబూరు దయాకర్ రెడ్డి





**అక్షర కలం/ చంద్రుగొండ:**

అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు.గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## 42 శాతం రిజర్వేషన్ కల్పన అభినందనీయం

–బిజెపి ధ్వంద వైఖరి విడనాడాలి : సిపిఐ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన తీర్మానం చారిత్రాత్మకమని దీనిని సిపిఐ పూర్తిగా మద్దతునిస్తూ అభినందనలు తెలియజేస్తుందని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి తెలిపింది. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్తోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని –ఆయన డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలుకు సంబంధించి దొడ్డిదారి ప్రయత్నాలు కాకుండా నేరుగా అమలు చేసేందుకు బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదించాలని సురేష్ కోరారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి దొంగాట ఆడుతుందని ఆయన ఆరోపించారు. ఒకపక్క రిజర్వేషన్లు కల్పించాలని అంటూనే మరో పక్క పరోక్షంగా రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలు బిజెపి కపట నాటకాన్ని కనిపెట్టి తగు రీతిలో –సమాధానం చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి ఎంపిక .

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం స్థానిక కవిరాజ్ నగర్ వీధి-13 గల నారాయణ ఇంగ్లిష్ మిడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బచ్చుపల్లి ఇషాన్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కి ఎంపికయ్యాడు . ఎంపికయిన బచ్చుపల్లి ఇషాన్ ను ఖమ్మం నారాయణ విద్యాసంస్థలు ఏ.జి.యం యస్. రా%శీ%కి అభినందించి నారాయణ విద్యా సంస్థలో విద్యా తో పాటు క్రీడలు మరియు అన్ని రంగాలలో కూడా ప్రాముఖ్యత ఇస్తాము అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలొ అర్.ఐ క్రాంతి కుమార్ ఇషాన్ కి అభిన%శీ%దనలు తెలిపారు . పాఠశాల ప్రిన్సిపల్ అమలోద్భవి బచ్చుపల్లి ఇషాన్ ను అభినందిస్తూ విద్యతోపాటు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ , డీన్ మాధవరావు , ఎ.ఓ నాగేశ్వరరావు , పి.ఈ.టి చందు తో పాటు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థి తల్లిదండ్రులు , బచ్చుపల్లి నవీన్ కుమార్ , పావని పాల్గొన్నారు .





# తెలంగాణలో ఏసీబీ దూకుడు.. ఈ ఎనిమిది నెలల్లో.. 167 మంది ప్రభుత్వ ఉద్యోగుల అరెస్ట్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడుగా ముందుకెళుతోంది. గడచిన 8 నెలల్లో 179 కేసులు నమోదు చేసి అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.ఇప్పటి వరకు 167 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అరెస్ట్ చేసింది. మొత్తం రూ.44.30 కోట్ల విలువైన ఆస్తులు సీజ్ చేసింది. గత నెల ఆగస్ట్?లో ఏసీబీ 31 కేసులు నమోదు చేసింది. 22 మంది ప్రభుత్వ ఉద్యోగులు, నలుగురు ప్రైవేట్ ఉద్యోగులను అరెస్ట్ చేసింది.కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్?ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్?ఫ్రీ నంబర్?ను, వాట్సాప్?నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ




అధికారులు తీసుకెళ్తున్నారు.బాధితుల నుంచి భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఆ ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి.. లంచగొండులకు చెక్?పెడ్తున్నారు. అక్రమాస్తులు ఉన్న ఆఫీసర్లనూ గుర్తిస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన ఉన్నతాధికారుల ఇండ్లలో ఇటీవల తనిఖీలు చేసి.. వందల కోట్లు విలువ చేసే ఆస్తులను ఏసీబీ సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రతి నెల సగటున 20 మంది అవినీతి అధికారులు పట్టుబడుతున్నారు. సగటున నెలకు 20 కేసులు రికార్డవుతుండగా.. 20 మంది అరెస్టవుతున్నారు. ఈ ఎనిమిది నెలల్లో పట్టుబడ్డవాళ్లలో 20 మందికి పైగా మహిళా అధికారులతో పాటు పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఏసీబీ నమోదు చేసిన కేసులు, పట్టుబడ్డ అధికారుల లెక్కలు చూస్తే.. అవినీతిలో ఫస్ట్ ప్లేస్?లో రెవెన్యూ శాఖ, రెండో ప్లేస్?లో పోలీస్ శాఖ, మూడో ప్లేస్?లో మున్సిపల్ శాఖ ఉన్నాయి.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ, సెప్టెంబర్,1 (అక్షర కలం ) ప్రతినిధి:**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 54 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ వాసులకు పోలీస్ రెవిన్యూ సమన్వంతో పునరావాసం

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి మండలం పేరుపల్లి నుండి మాదారం వెళ్లే రోడ్డుపై బుగ్గ వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తూ..పేరుపల్లి గ్రామ శివారులో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్లలోని వరద నీరు చేరుతున్న నేపథ్యంలో కారేపల్లి ఎస్సై గోపి, రెవిన్యూ అధికారుల సమన్వయంతో ముంపు బాధితులను ట్రాక్టర్లలో పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.



## గిరిజన రైతుల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తాను

భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

ఏజెన్సీ ఏరియా పరిధిలో భూములు మరియు పంటలు సాగు చేసుకుంటున్న గిరిజనులు మరియు గిరిజన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించి వారికి సత్వరమే న్యాయం జరిగేలా కృషి చేస్తానని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు గిరిజనుల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనీ తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను మరియు రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా



దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మణుగూరు మండలంకు చెందిన దుర్గ చిక్కుడు గుంట గ్రామానికి భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ఉషారాణి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, రామానుజవరం గ్రామానికి చెందిన నరసయ్య తన పొలం చుట్టూ కంచి వేశారని హద్దులు కొలిచి తన పొలం తనకు ఇప్పించుట కొరకు, కర్నే బాబురావు మణుగూరు ఓపెన్ కాస్ట్ లో తన భూమి తీసుకున్నారని తనకు తగిన న్యాయం చేయుట కొరకు, అశ్వాపురం మండలం చెందిన వీరయ్య తన భూమికి కొత్త పట్టేదార్ పాస్ పుస్తకం ఇప్పించుట కొరకు, చర్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన కనుమూరి తులసిదేవి తన భూమికి కొత్త పట్టేదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, భద్రాచలం మండలం చెందిన గార్లపాటి శాంతారావు తన తల్లిదండ్రులు భూమిని సాగు చేయనివ్వకుండా తనపై కేసులు పెడుతున్నారని తనకు తన భూమి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రాజేంద్రనాథ్ మరియు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు చొరవ తీసుకొని యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేట, సెప్టెంబర్,1 (అక్షర కలం ) ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ కొన్ని శాఖల్లో ఎక్కువ రోజుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని, అలాంటి శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 41 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 13,మున్సిపల్ కమిషనర్లకి 8, ఇతర అధికారులకు 14 ఫిర్యాదులు ,మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి .వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్, శ్రీనివాసరాజ్, శ్రీలత రెడ్డి,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

# గణేష్ ఉత్సాహ కమిటీకి "చేయూత నందించిన" కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ ":

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం నగరంలోని 59వ, డివిజన్ దానవాయిగూడెం కాలనీ 8వ లైన్, గణేష్ ఉత్సవ కమిటీకి "ముందే అనుకున్న ప్రకారం" మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు 59వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు "చల్లా కృష్ణ " గణేష్ ఉత్సవ కమిటీకి, తన వంతు సాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు, 25 కేజీల బియ్యం, గణేష్ ఉత్సవ కమిటీకి



అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ" మాట్లాడుతూ ఈ వినాయకుడు నవరాత్రుల సందర్భంగా మన డివిజన్లో ఉన్న ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయురారోగ్యలతో ఆ వినాయకుడు చల్లని చూపు ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఆల్ ఇండియా ఓపెన్ దుద్దిల్ల శ్రీపాదరావు మెమోరియల్ చెస్ టోర్నీ

అండర్ 7 విన్నర్ షేక్ షాజ్ వా:సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థిని ,హైదరాబాద్: సెప్టెంబర్ 1,( అక్షర కలం): ఆగష్టు నెల 29, 30, 31, తేదిలలో హైదరాబాద్ చెస్ అసోషియేషన్ అధ్యక్షుడు కే.ఎస్. ప్రసాద్ సారధ్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ ఫిడె- 1600 రేటింగ్ శ్రీపాదరావు స్మారక చెస్ టోర్నమెంట్ అండర్ (7)విభాగ పోటిలలో సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ కిందర్ గార్ టేన్ స్కూల్ కి చెందిన. %ఖఖ+% విద్యార్థిని షేక్ షాజ్ వా విన్నర్ గా నిలిచింది.విన్నర్ ట్రోఫితో పాటు 5 వేల నగదు పురస్కారాన్ని అందుకుంది. ఆదివారం రాత్రి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో



టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఒలింపిక్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి గారు హాజరై అండర్ (7) చెస్ విన్నర్ అయిన "షేక్ షాజ్ వా " కి మెమోంటోతో పాటు 5 వేలు నగదు ప్రోత్సాహం మల్లారెడ్డి అందజేసి అభినందించారు. అనంతరం టోర్నీ నిర్వాహకులు కే.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ అనుకున్న దాని కంటే ఎక్కువగా విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. శ్రీపాదరావు గారి స్మారక టోర్నీ నిర్వహించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేత తండ్రి షేక్ సాజిత్ అస్లం రాజా మాట్లాడుతూ, తన కూతురు కోచ్ సూరి శేట్టి మనికంఠ రావు శిక్షణ లో ఓనమాలు ప్రారంభించినదని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా సోమవారం నాడు సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓలివియా జోసేఫ్ స్కూల్ అసెంబ్లీ సభాముఖంగా విన్నర్ షేక్షాజ్ వా ని అభినందించి చెస్ లో మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలని అభినందించారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి

## ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్

**నల్లగొండ,సెప్టెంబర్,1 (అక్షర కలం) ప్రతినిధి :**






రాష్ట్రంలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని, సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబాయిలో ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి - ఐ ఎఫ్ టి యు అనుబంధం) నలగొండ పట్టణ ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం బుట్టి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్, ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య లు పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన పథకాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక అడ్డాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కేటాయించిన 6000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని, 11 రకాల సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వల్కి శంకర్, తాలూకా ఎంకన్న, గోలి మల్లయ్య, చింతపల్లి శ్రీను, గోలి అండాలు, తాలూకా సత్తమ్మ, గాదరి ప్రేమలత, కలమ్మ, చింతపల్లి సాయమ్మ, నీరుడు ఎల్లమ్మ, పెరిక ఎల్లమ్మ, దోనాల ప్రభాకర్ రెడ్డి, నరసింహ, చిలుకూరి ముత్తయ్య, యశోద కనకమ్మ, గోలి నందు, చింతపల్లి రాము, అశోద ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలపై విస్తృత ప్రచారం కల్పించండి

**గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పాఠశాల విద్యార్థులు కు కరపత్రాల పంపిణీ, ర్యాలీలు నిర్వహించండి.**

**గ్రామీణ ప్రాంతంలో పెద్ద ఎత్తున హోర్డింగ్ లు ఏర్పాటు చేయండి.**

**జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం.**

**నల్లగొండ,సెప్టెంబర్,1 (అక్షర కలం) ప్రతినిధి :**



మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో వీధి కుక్కల పై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయమై సోమవారం ఆమె సంబంధిత అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్ డి ఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కల పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని ,దీనిద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందని, అలాగే విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. దీంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వీధి కుక్కల వల్ల కలిగే నష్టాలు, వీధి కుక్కల స్టెరిలైజేషన్,వాక్సినేషన్, దత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గతవారం దేవరకొండ డివిజన్లో వీధి కుక్కల వ్యాక్సినేషన్ ,దత్తత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆమె దేవరకొండ డివిజన్ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని అభినందించారు. ఇదేవిధంగా అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్కల వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్, కుక్కలను దత్తత తీసుకునే విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందుకుగాను కుక్కల ప్రేమికులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో "ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం " ఏర్పాటుకు తక్షణమే అంచనాలను రూపొందించి ప్రణాళిక తయారు చేసి పంపించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఆదేశించారు. పంచాయతీ శాఖ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మున్సిపల్ అధికారులతో అనుసంధానం చేసుకొని కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్,దత్తతలకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.అన్నీ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు సైతం వారి మండలాలలో చెత్త, చెదారం, డంపింగ్ యార్డులు గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయించాలని, అలాగే కుక్కలను గుర్తించి వాటికి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ ,దత్తత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో మూడు సంవత్సరాల బాలుడు కుక్క కాటుకు గురై మరణించిన సంఘటన లాంటిది నల్గొండ జిల్లాలో జరగడానికి వీలులేదని, ఆ విధంగా అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల పరిశీలనలో వెనుకబడిన తహసిల్దారులు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఆర్డీవోలకు పంపించాలని, నల్గొండ, చండూరు ,మిర్యాలగూడ ,దేవరకొండ ఆర్డీవోలు వారితో ఉన్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ ద్వారా డిఆర్ఓ పంపించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు మాట్లాడారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు



ఏర్పాటు చేసుకున్నఅన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారని దర్శించిన పోలీస్ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో అడిషనల్ %ూా=% అడిషనల్ డీసీపీ కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, ఏసిపీ సుశీల్ సింగ్, సిఐ లు రాజిరెడ్డి, కరుణాకర్, రామకృష్ణ, లు కామరాజు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.



# కే.ఎన్. బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

**సెప్టెంబర్, 1( అక్షర కలం) ప్రతినిధి :**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 బాల బాలికల ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఖమ్మం మరియు మెదక్ జిల్లాలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ కు చెందిన 6గురు క్రీడాకారులు రాచూరి వెంకటసాయి, కొక్కు యశ్వంత్, అన్వర్, అప్పల మనిరామ్, కురిమిళ్ళ హర్షవేదార్య, అప్పల సోని లు ఈ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కే.ఎన్. బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసి ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు గారి అధ్యక్షతన మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే.ఎన్. బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ ఇన్చార్జ్వై.రామానుజ గారు పాల్గొని టీషర్ట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 100% నాణ్యమైన జీవసేంద్రియ ఎరువులను నల్గొండ జిల్లాలో శ్రీ సత్యం వర్మీ బయో ఆర్గానిక్స్ కన్సల్టెన్సీ ద్వారా సరఫరా చేస్తూ ప్రకృతిని, భూ వాతావరణాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నామని తెలియజేస్తూ, క్రీడాకారులు కూడా ప్రకృతి సిద్ధమైన ఆహారాలను తీసుకుంటూ మంచి క్రీడాకారులుగా తయారు కావాలని సూచిస్తూ, సామాజిక బాధ్యతగా నల్గొండ జిల్లాలో చత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు చేయూతనివ్వాలననే సంకల్పంతో టీషర్ట్స్ ని పంపిణీ చేశామని, భవిష్యత్తులో మా యొక్క సంస్థ ద్వారా జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను కూడా నిర్వహించదల్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలోబొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ వివిధ వ్యాపార సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో కలిసి పని చేస్తూ నల్గొండ జిల్లాలో అన్ని రకాల క్రీడలకు, క్రీడాకారులకు చేయూతనిస్తూ క్రీడా వ్యవస్థలను భలోపేతం చేస్తామని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అప్పల సోనీ మాట్లాడుతూ క్రీడాకారులకు చేయూతనివ్వడానికి వివిధ సంస్థలు ముందరికి రావడం ఎంతో సంతోషాన్నిస్తుందని దీనిని ఉపయోగించుకొని జాతీయస్థాయిలో రాణిస్తామని తెలిపింది.ఈ కార్యక్రమంలోశ్రీసత్యం వర్మి ఆర్గానిక్స్ కన్సల్టెన్సీ డైరెక్టర్స్ అక్కినపల్లి కిరణ్, వంగూరి భానుప్రసాద్ ఫుట్బాల్ కోచ్ మద్ది కరుణాకర్, అప్పల లింగయ్య, జాకటి బాలరాజు, సైదులు బాలరాజు.



# ఎంపీ వద్దిరాజు ప్రకటన

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబీచంద్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న భబీచంద్ ఆదివారం తుది శ్వాస విడిచారు. అమెరికా పర్యటన లో ఉన్న ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ నా యకుడు, లచ్చిరాంతం డామాజీ సర్పంచ్ భబీచంద్ మృతి వార్త తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. తండా అభివృద్ధికి, రఘునాథ పాలెం మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో గుర్తు చేశారు. భబీచంద్ అకాల మరణంతో బీఆర్ఎస్ నిబద్ధత కలిగిన ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఎంపీ రవిచంద్ర అన్నారు. భబీచంద్ కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సంతాపం, సాన ుభూతి తెలిపారు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఘనంగా జీవిత బీమా వారోత్సవాలు



నల్లగొండ, సెప్టెంబర్ 1, (అక్షర కలం) ప్రతినిధి:

భారతీయ జీవిత బీమా సంస్థ నల్లగొండ 1 బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం 69వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐడిబిఐ నల్లగొండ బ్రాంచ్ మేనేజర్ శ్రీ సత్యవల్లి బాబు, నల్లగొండ వన్ బ్రాంచ్ మేనేజర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 69 సంవత్సరాలలో యల్.ఐ.సి. ఎంతో ప్రగతిని సాధించి పాలసీ దారులకు మెరుగైన సేవలందిస్తోంది అని కొనియాడారు. 69 ఏళ్ల కిందట అప్పటి భారత ప్రభుత్వం 1 సెప్టెంబర్ 1956న యల్.ఐ.సి. నీ జాతీయ కరణ చేసినారు. ఇప్పటి వరకు యల్.ఐ.సి. నీతినిజాయితీగ పనిచేస్తునందులకు గర్విస్తున్నాము. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ యం.శ్రీనునాయక్, ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు పుల్లెంల శ్యాంసుందర్ కుమార్, శర్వాణి, కరుణ, విస్తరణ అధికారులు యం.శ్రీనివాసులు, పి.హర్షవర్ధన్, వి.వెంకటేశ్వర్లు, వి.గురుమూర్తి, యం.వి.రమణారెడ్డి, యు.వి.రమణారెడ్డి, డి.రామారావు, కే.సురేష్, జే.బాలరాజు, సి.హెచ్. విజయ్ కుమార్, ఐసీఈయు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, వేముల కృష్ణయ్య, ఏజెంట్లు యూనియన్ ఏఓఐ నాయకులు నలపరాజు సైదులు, దేవేందర్, దారం వెంకన్న, లియాఫీ నాయకులు పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, ఈదులకంటి యాదయ్య, ఎల్ఐసి బ్రాంచ్ స్టాఫ్ సభ్యులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా సతీష్ చంద్ర యాదవ్

నల్లగొండ, సెప్టెంబర్, 1 (అక్షర కలం) ప్రతినిధి :



ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ డివిజన్ -6 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఏం సతీష్ చంద్ర యాదవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేశారు.



ఇప్పుడు పదోన్నతిపై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిఇఇ లు జీ.విట్టలేశ్వర్, ఎం శ్రీనివాస్, పీ పిచ్చయ్య, ఏఈఇ లు, డివిజన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, సెప్టెంబర్,1 (అక్షర కలం )ప్రతినిధి :ఈ సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 30 ,రెవెన్యూ శాఖకు 69 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వీధి కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందున వీధి కుక్కలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవోలు వెంటనే పంచాయతీ కార్యదర్శులతో ఈ విషయం పై సమావేశం నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లు, పాఠశాలలు తనిఖీ చేయాలని చెప్పారు. దర్తి ఆబా జనజాతీయ యోజన తదితర పథకాల కింద చేపట్టిన యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఏదైనా చిన్న చిన్న పనులు మంజూరు చేయవలసి వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ , ఆర్డీవోలు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# నల్లగొండ,నకిరేకల్ పట్టణ కేంద్రంలో పలు వినాయక మండపాలను సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

## జిల్లాలో శాంతి యుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి .. మండప నిర్వాహకులు పోలీస్ వారి సూచనలు,సలహాలు పాటిస్తూ సహకరించాలి

నల్లగొండ,సెప్టెంబర్,1 (అక్షర కలం )ప్రతినిధి :

జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాల బాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పరిశీలించి మాట్లాడుతూ జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం వరకు పోలీస్ యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. జిల్లాలో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ,పెట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, 24డి7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. మండపాల వద్ద





ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ప్రతి మండపాల వద్ద నిర్వాహకులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామనీ పలు జాగ్రత్తలపై నిర్వహులకు సూచించారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జనం వరకు పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, యస్బి సిఐ రాము,నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

# పేరు గొప్ప ఊరు దిబ్బ

# నలగొండ అభివృద్ధి శూన్యం

## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా-సిపిఎం



నల్లగొండ,సెప్టెంబర్, 1 (అక్షర కలం) ప్రతినిధి :

నల్లగొండ పట్టణం సుందర వందనంగా తయారు చేస్తామని చెప్పుకుంటున్న మంత్రి మాటలు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ ముసాబ్ హమ్మద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి 31 వరకు నల్గొండ పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో అనేక ప్రాంతాలు స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ సర్వేలో అనేక సమస్యలు ఎదురయ్యాయని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు నల్గొండ పట్టణం అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు క్షేత్రస్థాయికి వెళితే సమస్యలు కుప్పలు తేప్పలుగా ఉన్నాయని అన్నారు. 2013లో పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనమైనప్పటికీ వాటి అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని అన్నారు. శివారు ప్రాంతాల కు లింకు రోడ్లు లేవని ఒక కాలనీ నుండి వార్డు కార్యాలయానికి రావడానికి రోడ్డు లేక ఏడు కిలోమీటర్లు తిరిగి రావలసిన దుస్థితి ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవాల్సిందని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ పట్టణంలో ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలు వేలాదిమంది దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలము ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు 2022 నుండి ఎలాంటి పెన్షన్లు రాక వృద్ధాప్యంలో అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచి దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు పట్టణంలో వరద కాలువల ఎత్తు పెంచాలని అంతర్గత రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరారు కంప చెట్లు పెరిగి వెళ్లడానికి దారి లేక తీవ్ర అసౌకర్యంగా ఉన్న పెద్ద బండ ఖాతాల్ గూడెం ఎస్టీ కాలనీ పానగల్లు చర్లపల్లి స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు నిర్మించి దహన వాటికలు స్నానపు గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కబరస్తాన్ క్రిస్టియన్ స్మశాన వాటిక ల లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు నడ్డివారిగూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు తాళ్ల బావి గూడెం నుండి చంద్రగిరి విలాస్ వరకు కతాల గూడెం నుండి వయా మామిల్లగూడెం మీదుగా రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ వరకు ఎస్టీ కాలనీ నుండి శేషమ్మ గూడెం వార్డు కార్యాలయం వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు బస్టాండ్ నుండి వస్తున్న డ్రైనేజీ గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ దగ్గర అనేకమార్లు జామవుతుందని డ్రైనేజీ నిర్మాణం చేసి పక్కనున్న వరద కాలంలో కలపాలని విజ్ఞప్తి చేశారు 55 రకాల సమస్యలపై ఇచ్చిన వినతి పత్రం లో ఉన్న సమస్యలను కమిషనర్ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి పంపాల్సిన సమస్యలను వెంటనే పంపించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి ,అవుట రవీందర్, దండంపల్లి సరోజ , గాదె నరసింహ, పాక లింగయ్య, అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,కందుల అశోక్ ,సలివోజు సైదాచారి, సర్దార్ అలీ, శాఖ కార్యదర్శులు రుద్రాక్షి రామచంద్రయ్య , సీతా వెంకటయ్య, విష్ణుమూర్తి, మన్నె శంకర్ , కోట సైదులు గంజి రాజేష్, నకరికంటి జానయ్య, వేముల వెంకన్న మిర్యాల శ్రీవాణి, భీమనపల్లి శంకర్, తవుడోజు రాజు మారయ్య, వెంకటమ్మ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు



# నేటి నుండి సత్యనారాయణ స్వామి దేవాలయంలో పవిత్రోత్సవాలు

నాగార్జునసాగర్, సెప్టెంబర్, 1 : (అక్షర కలం ) ప్రతినిధి:

నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం నుండి శుక్ర వారం వరకు పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం మొదటి రోజు విష్వక్సేన పూజ, అఖండ స్థాపన, బుధవారం హెూమ నిర్వహణ, 360 రకాల నైవిద్యాలతో సమర్పణ, గురువారం పవిత్రాధివాసం, పవిత్రారోపణ శుక్రవారం పూర్ణాహుతి, లక్ష్మీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లుగా తెలిపారు. అర్చకుల, ధర్మకర్తల లోపములు, ఆరాధన, నైవేద్యముల లోప నివారణను పవిత్రం చేకూర్చే ఉత్సవమే పవిత్రోత్సవం అని వారు తెలిపారు. దేవాలయాలలో అరుదుగా నిర్వహించే ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.






అక్షరకలం
APTELRNI No. 2009/27246

## నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో పెద్ద చెరువు వాగు పైన బ్రిడ్జి నిర్మించాలి .. కౌలు రైతు సంఘం




**నాంపల్లి, అక్షర కలం / ప్రతినిధి:**

ఆదివారం నాడు నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు వాగు పైన బ్రిడ్జి నిర్మించాలని రై కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం అన్నారు ఈరోజు పసునూరు గ్రామంలో ముత్యాలమ్మ గుడి నుండి పులి కుంట్ల సుంకుశాలకు అనుసంధానంగా ఉన్న రోడ్డు దారు రోడ్డు వేయాలని ఆయన అన్నారు పెద్ద చెరువు వాగు ఎక్కువ రావడంతో రైతుల పొలాలకు వెళ్లే దారిలో ఉన్న వాగు దాటడం కష్టంగా ఉందని పంటలకు ఇబ్బంది జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు బుజ్జి నిర్మిస్తే వందలాది మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు తక్షణమే ఈ ప్రభుత్వం అంచనా వేసి కాంట్రాక్టర్ ని పిలిచి బ్రిడ్జిని నిర్మించాలని ఆయన అన్నారు అదేవిధంగా రైతులకు ఇబ్బందికరంగా ఉన్న యూరియాని అందుబాటులోకి తేవాలని రోజుల తరబడి పడికాపులు కాస్తు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆయన అన్నారు ఒకటి సెప్టెంబర్ జరిగే తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకి రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు ఆకారం కాశయ్య చేట్టిపల్లి నరసింహ వెంకట్ రెడ్డి చేట్టి పల్లి మాసయ్య గంటేల అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## డోలు దెబ్బ మహిళ నూతన కమిటీ ఎన్నిక



**మంగపేట, ( అక్షర కలం ) :**

ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో మన్యసీమ పరిరక్షణ సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు ఈసం రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) జిల్లా మహిళ నూతన కమిటీ, ఏటూరునాగారం మండల మహిళ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన్య సీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య విచ్చేశారు. నూతన మహిళ కమిటీ మన్య సీమ పరిరక్షణ సమితి ( డోలు దెబ్బ ) ఆదివాసి మహిళ జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా పలక గంగా , జిల్లా ఉపాధ్యక్షురాలుగా అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొప్పుల సరిత, కోశాధికారిగా మలకం రాధిక, కార్యదర్శులుగా ఈక మహాలక్ష్మి, తోలేం సౌమ్య, ఈసం స్వాతి, రేగ మానస, కురసం నరసక్క, వాసం అన్నపూర్ణ, మలకం రవళి లను ఎన్నుకున్నారు. ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షురాలుగా పెనుక నాగమణి, ఉపాధ్యక్షురాలుగా పూనెం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా ఈసం స్వరూప, కోశాధికారిగా పోలం సునీత, కార్యదర్శులుగా ఇరప సుజాత, గుంటి సరోజన, గుమ్మడి స్వాతి, పలక మమత, ఈక ధనలక్ష్మి, బత్తుల సమ్మక్క, బూర్క చంద్రకళ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు, ఈసం యాదయ్య, జిల్లా నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, నాయకులు పూనెం రాములు, తోలేం నరసింహారావు, జార సాంబశివరావు, దొడ్డ విష్ణుమూర్తి, ఈసం సారయ్య, ఈసం మహేష్, ఈసం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మానం.....




**హైదరాబాద్ (అక్షర కలం )ప్రతినిధి :**

కార్యాలయంలో నిర్వహించిన సీనియర్, ఆఫీసర్. శ్రీ లిక్కీ ప్రభాకర్ రెడ్డి,పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిజిఎం లు, జిఎంలు, డీజీఎంలు, యూనియన్ లీడర్లు, మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల బాధ్యత అతి కీలకమని 39 సంవత్సరాలు వివిధ హోదాలో వారు చేసిన సేవలను కొనియాడుతూ మిగిలిన శేష జీవితం ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటున్నామన్నారు. తదనంతరం శ్రీ లిక్కి ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ 39 సంవత్సరాలు వివిధ హోదాలో కుటుంబ సభ్యుల సహకారం తో,నిబద్ధత తో విధులు నిర్వహిస్తూ ఎంతో మంది ప్రజలకి సేవ చేయటం చాలా అదృష్టం అన్నారు. పదవి విరమణ పొందుతున్న తన అనుభవాలు స్మరించుకుంటూ జీవితంలో కష్టే ఫలి అని నమ్మి తన ఉద్యోగ సర్వీసులో ప్రజలకి పనికొచ్చే ఏ విషయంలో పెండింగ్ పెట్టకుండా



విధులు నిర్వహించానని, మనం చేసే విధుల ద్వారానే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. తన ఉద్యోగ రీత్యా విధులకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి సిజిఎంలు, ( ఇంజనీర్ ) పి వినోద్ భార్గవ, నాగేంద్ర కుమార్, యూనియన్ లీడర్, స్టేట్ ప్రెసిడెంట్ రాంబాబు యాదవ్, జిఎం ( ఇంజనీర్) శ్రీనివాస్ నాయక్, సుగందిని, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొని శాలువా పూలమాలతో సన్మానించినారు.

# పర్యావరణ హితానికి పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుంది: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ:

**హైదరాబాద్: ( అక్షర కలం ):**

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా- సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణహితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం విస్తృతంగా చేపట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్యక్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్యమంలా తెలంగాణలో నిర్వహించాలని" ఫిట్నెస్ కి డోస్ -అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యువకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొనడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు. పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం హర్షనీయమని అన్నారు.






### స్పోర్ట్స్ పల్స్ ప్రారంభం

తెలంగాణ క్రీడాకారులు సాధించిన విజయాలను, స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలను, సంక్షిప్తంగా సమాజానికి తెలియజేసి బావి క్రీడాకారులకు స్ఫూర్తి కలిగించే విధంగా రూపొందించిన నెలవారి సంచిక స్పోర్ట్స్ పల్స్ (క్రీడా నాడి)బులెటిన్ ను గౌరవనీయ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు ఆవిష్కరించారు.

### అనూహ్యస్పందన

ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైక్లింగ్ లో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ గారు జెండా ఊపి ప్రారంభించిన సైకిల్ ర్యాలీ గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేటు నుండి ప్రారంభమై ట్రిబుల్ ఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్ పిస్తా హౌస్ ఐక్య షోరూం ఇనోరబిట్ నుండి కేబుల్ బ్రిడ్జి నుండి మాదాపూర్ వైపు అటు నుంచి భారతీయ విద్యా భవన్ టీ హబ్ డల్లాస్ సెంటర్ రోడ్డు నుండి బయో డైవర్సిటీ రోడ్డు మీదుగా గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది.

ఇందులో పాల్గొన్న దాదాపు 1,000 మంది సైక్లిస్టులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సైకిలిస్టుల నుండి మంచి స్పందన లభించింది. సీనియర్ సిటిజన్స్ తో పాటు విద్యార్థులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. సోనీ బాలాదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ఐజీ (క్రీడలు ) రమేష్ డిసిపి వినీత్ గచ్చిబౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సైక్లిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్ జి కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ అక్షరకలం /ప్రతినిధి:**




నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఉన్న ఖాళీ అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2 సాయంత్రం 4గంటలలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవా లని, సెప్టెంబర్ 3 ఉదయం 10గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయాని వెల్లడించారు. తెలుగు 2, వాణిజ్యశాస్త్రం 2, జంతుశాస్త్రం, ఆర్థిక శాస్త్రం ఒకటి, కంప్యూటర్ సైన్స్ 2 ఖాళీలున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. డెమో, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఓసి, బీసీలు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కనీసం 50శాతం మార్కులు కల్గి యుండాలని అన్నారు. పిహెచ్. డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షల, అబార్షన్ గర్భిణీ స్త్రీ మృతి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.

**సూర్యాపేట సెప్టెంబర్,1 (అక్షర కలం)**

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై ఏడుకొండలు.

- ఇలాటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- ఆర్ఎంపీ లు ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దు.
- లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్ నేరం.
- నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, వారికి ప్రోత్సాహం ఇవ్వాలి.

-... ప్రసన్న కుమార్, సూర్యాపేట సబ్ డివిజన్.

మోతే మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన ఐదు నెలల గర్భవతి బయ్య అనూష మృతి చెందిన కేసులో నమ్మదగిన సమాచారంపై ఈరోజు ముగ్గురు నిందితులను సూర్యాపేట పట్టణం




రితిక హోటల్ వద్ద అరెస్టు చేయడం జరిగినది. అబార్షన్ చేయడానికి సూర్యాపేట పట్టణం ఒమేగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఆస్పటల్ నిర్వాహకులు %ూ%1 గోరంట్ల సంజీవ, %ూ%6 వీరబాయిన వేణు, స్కానింగ్ చేయడానికి అబార్షన్ చేయడానికి ఏర్పాటు చేసిన %ూ%2 జాల జానయ్య లను అరెస్ట్ చేయడం జరిగినది.


# పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ లో చేరికల జోరు

- రాయిగూడెం గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక




**అక్షర కలం/ పాలేరు:**

నేలకొండపల్లి : పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలగం రోజురోజుకూ విస్తరిస్తోంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరుసగా జరుగుతున్న చేరికలు కాంగ్రెస్‌కు కొత్త ఊపునిస్తున్నాయి.మూడు రోజుల క్రితం నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన 60 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, తాజాగా సోమవారం అదే గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.ఈ చేరికలు స్థానిక నాయకుడు నంబూరి రామారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాల యంలో ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవింద రావు, కొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన బ్రహ్మం, బైరు లక్ష్మీనారాయణ, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారధి, తీగ రామయ్య, లక్క తిరుపయ్య, నంబూరి నరేందర్, కోసూరి సత్యనారాయణ, కోసూరి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955